దేవరకొండలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సతీమణి శ్యామల

సీఎం కేసీఆర్ ప్రభుత్వానికి అండగా ఉండాలి

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సతీమణి శ్యామలారవీంద్రకుమార్

దేవరకొండ, నవంబర్ 21: సీఎం కేసీఆర్ ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సతీమణి రమావత్ శ్యామలారవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని 12వ వార్డుల్లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. మహిళకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడో సారి కేసీఆర్ సీఎం కాగానే మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తారని తెలిపారు. ఎమ్మెల్యే రవీంద్రకుమార్ కారు గుర్తుకు ఓటేసి దేవరకొండ ఖిల్లాపై గులాబీ జెండా ఎగురవేయాలని ఆమె కోరారు. నాయకులు ఇలియాస్, సత్తార్, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, చేరిపల్లి జయలక్ష్మి, మహిళలు తదితరులున్నారు.

గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కిషన్‌నాయక్

ఎమ్మెల్యే రవీంద్రకుమార్ గెలుపు ఖాయం: కిషన్ నాయక్

నేరెడుగొమ్ము(చందంపేట), నవంబర్ 21: బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రవీంద్రకుమార్ గెలుపు ఖాయమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నేనావత్ కిషన్‌నాయక్ అన్నారు. మంగళవారం నేరెడుగొమ్ము మండల కేంద్రానికి చెందిన పాండరయ్య, ఉప సర్పంచ్ బాబునాయక్ ఆయన సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి కిషన్‌నాయక్ బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బాలునాయక్, బైరెడ్డి కొండల్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోలేపల్లి రాంనగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వెంకట్‌రెడ్డి

బీఆర్ఎస్ గెలుపుతోనే అభివృద్ధి

- ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు కంకణాల వెంకట్‌రెడ్డి

మాల్,నవంబర్ 21: దేవరకొండ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ గెలుపుతోనే అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంకణాల వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం చింతపల్లి మండలంలోని పోలేపల్లి రాంనగర్, గొల్లపల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి బాట పట్టాయని లిపారు. రైతు బంధు, రైతు బీమా, 24గంట కరెంట్ వంటి పథకాలు ఉండాలంటే కేసీఆర్‌ను మళ్లీ సీఎం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జోగయ్య, రాజు, రాములు, శేఖర్ తదితరులున్నారు.

ఆలోచించి ఓటేయాలి

గుడిపల్లి/ పెద్దఅడిశర్లపల్లి: బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు చెప్పే మాయ మాటలు నమ్మి మోసపోకుండా ప్రజలు ఆలోచించి ఓటేయాలని గుడిపల్లి సర్పంచ్ శీలం శేఖర్‌రెడ్డి ఓటర్లను కోరారు. మంగళవారం మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఆయన విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్రకుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పెద్దఅడిశర్లపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు మంగళవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

మరోసారి అధికారంలోకి రావాలి

చందంపేట: రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బీఆర్ఎస్ మరోసారి అధికారంలోకి రావాలని చందంపేట సర్పంచ్ గోసుల కవితాఅనంతగిరి అన్నారు. మంగళవారం మండలంలోని చందంపేట, వెల్మగూడెంలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అనంత గిరి, గోసుల శివ, శ్రీశైలం, శ్యామలారావు తదితరులు పాల్గొన్నారు.

తొమ్మిదిన్నరేండ్లలో అభివృద్ధిలో అగ్రస్థానం

- గ్రామాలు, పట్టణాల రూపురేఖలు మారాయి
- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

రుద్రాయగూడెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్, పక్కన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కిషన్‌నాయక్, కంకణాల వెంకట్‌రెడ్డి, ఎంపీపీ సునీతాజనార్ధన్‌రావు

డిండి, నవంబర్ 21: సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం తొమ్మిదిన్నరేండ్లలో అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిచిందని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని శాంతిగూడెం, కందుకూరు, ఆకుతోటపల్లి, నిజాంనగర్, రహమంతాపూర్, రుద్రాయగూడెం, వావిల్‌కోల్, ఎర్రగుంటపల్లి, బ్రాహ్మణపల్లి, సింగరాజుపల్లి, వీరబోయినపల్లి, శక్రుతండా, రత్నతండా, నగారాదుబ్బతండా, కొత్తతండా, తవక్లాపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పల్లె, పట్టణ ప్రగతి అమలుతో గ్రామాలు, పట్టణాల రూపురేఖలు మారాయని తెలిపారు. బీఆర్ఎస్ ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రేషన్‌కార్డుదారులందరికీ ప్రతి నెలా సన్నబియ్యం సరఫరా చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి..

కందుకూరులో 30మంది, రహమంతాపూర్‌లో 50మంది ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి ఎమ్మెల్యే బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మాధవరం దేవేందర్‌రావు, ఎంపీపీ మాధవరం సునీతాజనార్ధన్‌రావు, బీఆర్ఎస్ నాయకులు కేతావత్ బిల్యా నాయక్, నేనావత్ కిషన్‌నాయక్, కంకణాల వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్‌లు శ్రీనివాసరావు, నాగార్జున్‌రెడ్డి, నాయకులు రాఘవాచారి, విష్ణువర్ధన్‌రెడ్డి, భగవంతరావు, గుర్రంరాములు, తూంనర్సింహ్మారెడ్డి, జంగిరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, ప్రశాంత్‌రావు, కృష్ణయ్య, శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజలు పాల్గొన్నారు.

కొండభీమనపల్లిలో...

దేవరకొండ: కొండభీమనపల్లి మండలంలోని పెండ్లీపాకుల గ్రామానికి చెందిన 50మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లోకి చేరికలు జరుగుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎర్ర కృష్ణజాంబావ్, రమేష్ తదితరులున్నారు.

వావిల్‌కోల్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రజలు

డిండిలో గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

పేదల సంక్షేమమే ఎమ్మెల్యే రవీంద్రకుమార్ లక్ష్యం

కొండమల్లేపల్లి, నవంబర్ 21: పేదల సంక్షేమమే ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ లక్ష్యమని మండల రైతుబంధు అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, జడ్పీటీసీ సలహాదారుడు పస్నూరి యుగేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం కొండమల్లేపల్లి పట్టణంలోని 5,6 వార్డులలో ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించారు. 30వ తేదీన జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి మరోసారి రవీంద్రకుమార్‌ను గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎలిమినేటి సాయి, కొడిదాల వెంకటయ్య, తొటపల్లి శ్రీను, గమ్మడవెళ్లి జనార్ధన్, శేఖర్‌యాదవ్, వరికుప్పల పాండు, వస్కుల శ్రీను, వస్కుల కాశయ్య, బావండ్ల దుర్గయ్య, యాదగిరి, అల్గుల సైదిరెడ్డి, తొటపల్లి కృష్ణ, తోటపల్లి కిరణ్ ఉన్నారు.

కొండమల్లేపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ముగిసిన కోట మైసమ్మ ఉత్సవాలు

నిడమనూరు, నవంబర్ 21: మండలంలోని ఇండ్లకోటయ్యగూడెం శివారులో కొలువైన కోట మైసమ్మ అమ్మవారి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ముగిశాయి. ఈ నెల 19 నుంచి మూడు రోజుల పాటు కొనసాగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజైన మంగళవారం వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ఆలయ ఈఓ, నవీన్‌కుమార్, ఫౌండర్ ట్రస్టీ చౌటి ఆంజనేయులు ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు బోనాలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి సమర్పించారు. అనంతరం సాయంత్రం కార్తీక దీపోత్సవం నిర్వహించడంతో ఉత్సవాలకు ముగింపు పలికారు. ఆలయ సిబ్బంది శ్రీనివాస్, పద్మ, వెంకన్న, యాదయ్య తదితరులున్నారు.

ఎమ్మెల్యే భగత్ గెలుపు కోసం ముమ్మర ప్రచారం

నిడమనూరు/ త్రిపురారం, నవంబర్ 21: బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ గెలుపు కోసం ఆ పార్టీ నాయకులు మండలాల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. మంగళవారం నిడమనూరు, త్రిపురారం మండలాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారం చేపట్టాయి. పాత తాలూకా కేంద్రమైన నిడమనూరు అభివృద్ధి ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి, బూత్ కమిటీ ఇన్‌చార్జి నల్లబోతు వెంకటేశ్వర్లు అన్నారు. త్రిపురారం మండలంలోని బాబుసాయిపేట గ్రామంలో సర్పంచ్ కలగాని శ్రవణ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కావేటి రాము, గన్నెపాక లక్ష్మణ్, చలిచీమల జాన్సన్, పేలపూడి శ్రీను, కాళె మస్తాన్‌రావు, మంగినపల్లి మల్లయ్య, బాలగోని మారయ్య, దర్శనం రాజు, బోయినపల్లి శ్రీకాంత్, గుండు గణేష్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బొడ్డు సాయిలు, మట్టయ్య, శ్రీను, కృష్ణార్జున్, దున్న శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బాబుసాయిపేటలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నిడుమనూరులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు